

# బోనమెత్తారు

**అమ్మకు ప్రణమిల్లిన భక్తజనం..**

బోనం మా ప్రాణం అంటూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని పల్లెలు బోనమెత్తాయి. బోనాలతో ఊరేగింపుగా సంప్రదాయబద్ధంగా తరలివచ్చిన భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది.. ఎటుచూసినా వేపాకు తోరణాలు, డప్పుచప్పుళ్లు, అమ్మవార్ల పాటలు, భజనలతో పల్లె, పట్టణం హోరెత్తింది.. పోతరాజుల విన్యాసాలు, తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆషాఢ మాసం పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగ ఉత్సవాలు పల్లె నుంచి పట్టణం వరకు అంగరంగ వైభవంగా జరిగాయి..

- లోపలి పేజీల్లో...






తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, జులై 21, 2025 | సంపుటి-1 సంచిక-221 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily




సిరి ఫోకస్



**రోజురోజుకు పెరిగిపోతున్న నేరగాళ్లు**

## ప్రజాస్వామ్యంలో..
# రౌడీ రాజకీయం!

- వ్యవస్థలో రాజకీయం-నేరం కలగలిసిన కాపురం
- హంగూ, ఆర్భాటం వైపే ఓటర్ల మద్దతు
- అమలుకాని హామీలిచ్చే నేతలకే పట్టం
- పదవుల పేరిట నేతల నీతిమాలిన చర్యలు
- నిస్వార్థులకు దూరమవుతున్న రాజకీయం

3

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం అని మహా కవి శ్రీశ్రీ చెప్పినట్లుగా ఉంది మన ఎన్నికల తీరు, రాజకీయ పరిస్థితి. రోజురోజుకు రాజకీయాల్లో నేరగాళ్లు పెరిగిపోతున్నారు. రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాల పేరిట నేరస్థులకే టికెట్లు ఇస్తున్నాయి. రాజకీయం-నేరం కలగలిసి కాపురం చేస్తే వచ్చే పరిణామాలు ఏమిటో తెలిసింది. ఓటుకు నోటు, ప్రశ్నకు క్యాష్, అదేమని అడిగితే వేటు...ఇదీ ప్రస్తుత ప్రజాస్వామ్య ఎన్నికల తీరు. డబ్బు, రౌడీయిజం రాజకీయాలలో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. మీరు ఎంతో గొప్ప వారు సేవాతత్పరులు కావచ్చు. కానీ మీరు ఎన్నికల్లో విజయం సాధించాలంటే డబ్బు చాలా అవసరము. ఇదేకాకుండా మన దేశంలో మద్యానికి అలవాటు పడ్డ నిరక్షరాస్యుల సంఖ్య చాలానే ఉంది. ప్రచారంలో వీరి అవసరం చాలా ఉంటుంది. వీరికి ఒక మందు సీసా, బిరియానీ, 500రూపాయలు ఎవరిస్తే వారికి ప్రచారం చేస్తారు. ఇలాంటి వారి ఓట్లు చాలాముఖ్యం. ప్రముఖ రాజకీయ పార్టీలు ఓటుకు రెండు వేలు చొప్పున ఇస్తుంటే, మేము అలా ఇవ్వలేమని ప్రముఖ సంఘ సేవకులు, సేవాతత్పరులు అయిన జయప్రకాష్ నారాయణ(రిటైర్డ్ ఐఏఎస్), సిబిఐలో మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణలాంటి వారు ఎంత ప్రయత్నించినా రాజకీయాల్లో పైకి రాలేకపోతున్నారు. మన రాజకీయాలలో నేరచరితులు, అవినీతిపరులు పాతుకు పోయారు. వీరు రకరకాల వేషాలు వేసి విద్యావంతులను కూడా మభ్యపెడుతుంటారు. మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అవినీతి రహిత రాజకీయాలను ప్రోత్సహించడంలో పూర్తిగా విఫలమైంది. ఈ వ్యవస్థ మారాలంటే ప్రత్యక్షఎన్నికల్లో మన ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిని మనమే ఎన్నుకోవాలి. అప్పుడే కొంతవరకు ఈ అవినీతిపరుల, నేరచరితుల పాత్ర రాజకీయాలలో తగ్గుతుంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# మట్టి తోడేళ్లు!

**అక్రమంగా మట్టి తవ్వకాలు**

- రాత్రందా దళాదారు దందా
- ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో పాగా
- కోట్లు ఘడిస్తున్న మాఫియా
- ఒక ట్రాక్టర్ ట్రిప్పు ధర రూ. 1200
- ★మామూలు★గానే తీసుకుంటున్న అధికారులు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

4



# వసతి గృహాల్లో అన్ని వసతులు

- విద్యార్థుల సంఖ్య నమోదు పెంచాలి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ఉన్నతమైన విద్యా ప్రమాణాలే లక్ష్యం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2



## ఉన్నత జీవితం వదిలి
# ఆధ్యాత్మిక వైపు

- మానవసేవే పరమోధర్మం
- 20 ఏళ్లుగా దత్తగిరి ఆశ్రమానికి సేవ
- గురుసేవ నా అదృష్టం- నందిని శ్రీ గిరిమాత

5

# వసతి గృహాల్లో అన్ని వసతులు

- విద్యార్థుల సంఖ్య నమోదు పెంచాలి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ఉన్నతమైన విద్యా ప్రమాణాలే లక్ష్యం
- కుల్చారం బీసీ సంక్షేమ శాఖ వసతిగృహ నిర్వహణ తీరు ఇతర వసతి గృహాలకు ఆదర్శం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం జులై 20 (సిరి న్యూస్):** వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కుల్చారం మండలం బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, మెనూ, వసతి గృహంలో మరుగుదొడ్ల పరిశీలించారు.వసతి గృహ నిర్వాహన తీరు ను పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాల ని, కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగు తూ వారిని వసతి గృహనికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ,కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య తో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ



కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలన్నారు.ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణ నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులు ఆరోగ్యం గా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ అహల్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు .ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు. కలెక్టర్ వెంట బీసీ వసతి గృహ వార్డెన్ ఉమ, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# గొప్ప పండుగ బోనాలు

- అమ్మవారికి బోనం సమర్పించిన కలెక్టర్ దంపతులు
- బంధాలను, అను బంధాలను పెంపొందించే వారిధి బోనాలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ కలెక్టరేట్, జులై 20 (సిరి న్యూస్):** ఆషాడ మాసం చివరి ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బోనాల విశిష్టత గురించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోనాల పండుగను ఆషాడ మాసంలో జరుపుకుంటారు, ఇది సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో వస్తుందని. ఈ పండుగలో, స్త్రీలు అమ్మవారికి నైవేద్యంగా బోనం (అన్నం) సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారికి సమర్పించే నైవేద్యమే బోనం అన్నం, పాలు, బెల్లం, నూనె మరియు ఇతర పదార్థాలతో తయారు చేసి మట్టి కుండలో సంప్రదాయ బద్ధంగా ఊరేగింపు, డప్పు చప్పుళ్లతో అమ్మ వారికి సమర్పించే నైవేద్యంమే బోనం...నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు, గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయి. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. పండుగ మొదటి మరియు చివరి రోజులలో ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు.తెలంగాణ ప్రాంతం, మెదక్ జిల్లా ప్రజలు పడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారికి వేడుకున్నానని తెలిపారు.

# వన దుర్గాభవాని మాతను దర్శించుకున్న కలెక్టర్

- వర్షాలు సకాలంలో కురవాలి
- ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

**పాపన్నపేట, జులై 20 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం పురస్కరించుకొని ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత అమ్మవారిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ముందుగా రాజగోపురం చేరుకున్న కలెక్టరర్ రాహుల్ రాజ్ దంపతులకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతుల పేర ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప వల్ల జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవాలని రైతులు పాడి పంటలతో మరియు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ ప్రతాపరెడ్డి,అర్చకులు తదితరులు పాల్గొన్నారు








# ప్రజాస్వామ్యంలో రౌడీ రాజకీయం!

సిరి ఫోకస్

## రోజురోజుకు పెరిగిపోతున్న నేరగాళ్లు

- వ్యవస్థలో రాజకీయం-నేరం కలగలిసిన కాపురం
- హంగూ, ఆర్భాటం వైపే ఓటర్ల మద్దతు
- అమలుకాని హామీలిచ్చే నేతలకే పట్టం
- పదవుల పేరిట నేతల నీతిమాలిన చర్యలు
- నిస్వార్థులకు దూరమవుతున్న రాజకీయం

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)** ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంలో ప్రజల భాగస్వామ్యం ఉందని, పాలకులను నిర్ణయించేది ప్రజలే అని ప్రచారం చేస్తున్నారు. కానీ ఎన్నికల ప్రచారానికి కోట్లాది రూపాయలు కుమ్మరించడం, ఓటర్లను మభ్య పెట్టేందుకు మద్యం, డబ్బు పంపిణీ విచ్చలవిడిగా చేసి ఎన్నికల్లో గెలుస్తున్నారు. ఇలా గెలిచిన తర్వాత నాయకులు చేసిన హామీలను మరచిపోవడం తరచూ చూస్తూనే ఉన్నాయి. ప్రజాసేవ కోసం అంటూ రాజకీయాల్లోకి వచ్చి పారిశ్రామికవేత్తలు మరింత ధనికులుగా ఎదుగుతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రజల పాత్ర నామ మాత్రంగా మారింది. అమలు కాని హామీలిస్తున్నారని తెలిసి కూడా వారికే పట్టం కడుతున్నారు. తీరా గెలిచిన నేత హామీలు నెరవేర్చకుంటే అతనిపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఎన్నిక ఏదైనా సరే అందులో రౌడీ రాజకీయమే కనిపిస్తుంది. తమ నాయకునికి అండదండగా ఉన్న కార్యకర్తలు, నాయకులు అధికారంలోకి రాగానే తమను ఆపేదెవరనే ధోరణితో కింది వారిని అణచివేసే విధానానికి తెరలేపుతున్నారు. దీంతో నిస్వార్థంగా పార్టీని, నేతను నమ్ముకున్న వారు ఇమడలేక సతమతమవుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో వచ్చే కొందరికి ప్రస్తుత రాజకీయాల్లో చోటు వెతుక్కోవలసి వస్తుంది. ఒక పార్టీలో ఉన్న వ్యక్తి గుణగణాలను విమర్శించే నేతలు అదే వ్యక్తి తమ పార్టీలోకి వస్తే అందలమెక్కిస్త ున్నారు. ఈ విధానంతో ఎవరి క్యారెక్టర్ ఏమిటో స్పష్టంగా అర్థమవుతోంది.



### పదవుల పేరిట నీతిమాలిన చర్యలు

ప్రజాప్రతినిధుల పేరుతో, రాజకీయ పార్టీల్లో తమకున్న పదవుల పేరుతో నీతిమాలిన చర్యలకు, దందాలకు పాల్పడుతున్న వారు ఎందరో ఉన్నారు. పేరుకు ప్రజా విశ్వాసం పొందుతున్నా..అన్ని పనులూ ప్రజలకు వ్యతిరేకంగానే చేస్తున్నారు. అధికారం ఆలంబనగా వీరు సాగిస్తున్న ఆరాచకాలకు అంతే ఉండడం లేదు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులే అరాచకాలకు పాల్పడుతుంటే మరి కొన్ని చోట్ల వారి కుటుంబ సభ్యులు లేదా అనుచరులు పెత్తనాలు సాగిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. రాజకీయాలంటే సేవ చేయడమే.. అన్నింటికీ మించి రాజకీయం సేవ అన్న విషయాన్ని ఇప్పటితరం మరిచిపోతున్నది. గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారంతా సేవా భావంతోనే రాజకీయాలు నడిపారు. తమ ఆస్తులను హారతి కర్పూరంలా కరిగించుకున్నారు తప్ప.. పరుల ఆస్తిపై ఏనాడూ కన్నేయలేదు. రాజకీయాల్లో వచ్చిన ఈ మార్పు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావడంతోపాటు చట్టాలను పకడ్బందీగా రూపొందించడం ద్వారా నేర రాజకీయాలను నియంత్రించవచ్చు. ఆర్థిక, లైంగిక అరాచకాలకు పాల్పడినప్పుడు అలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాల నుంచి వెలివేసే చట్టం తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో ఉండి నేరాలు మోపబడినప్పుడు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయ వ్యవస్థను సమీక్షించవలసిన అవసరం ఉంది. సమాజంలో మారుతున్న, మారిన పరిస్థితులకు అనుగుణంగా న్యాయ వ్యవస్థను మార్చుకోవలసిన అవసరం తక్షణం ఏర్పడింది. ఒక్క నేరానికి సంబంధించి సంవత్సరాల తరబడి విచారణ కొనసాగితే బాధితులకు న్యాయం జరగడం కలగానే మిగిలిపోతుంది.

### వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి, చట్టాలను సమూలంగా మార్చడానికి వివిధ దేశాల్లో అవినీతి కేసులు, మహిళలపై అత్యాచారాలు, నేరప్రవృత్తిని అరికట్టడానికి అమలు చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. మన దేశ పరిస్థితులకు వాటిని అన్వయించి కఠిన చట్టాలను రూపొందించాలి. నీతి వంతులుగా, సత్యశీలురుగా, అవినీతి వ్యతిరేక యోధులుగా ప్రకటనలు చేసే కీలక స్థానాల్లోని వ్యక్తులు..తమ పార్టీల గెలుపు కోసం మాత్రం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ డబ్బు ఎలా వస్తున్నది ? వీటిని ఎలా నియంత్రించాలనే దానిపై చట్టాలను పకడ్బందీగా మార్చాలి. అలాగే ప్రజల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలి. గతంలో నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని అటువంటి వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చి, కఠిన చట్టాలను రూపొందించి, న్యాయ వ్యవస్థలో త్వరగా తీర్పులను వెలువరించి, దోషులుగా తేలిన వారిని చట్టసభల్లో పోటీ చేయకుండా నిరోధించే సంస్కరణలు జరిగితే భవిష్యత్తులో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో నేరస్తులను నిలువరించవచ్చు. నేర రాజకీయాలను దూరంచేసి నిజాయితీతో కూడిన రాజకీయాల దిశగా ముందుకు సాగవచ్చు.

# మట్టి తోడేళ్లు!



### తహసీల్దార్ వివరణ

మట్టి తవ్వకాలకు తను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఎంపీడీవో చంద్రశేఖర్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలని, పట్టా భూముల నుండి మాత్రమే మైనింగ్ శాఖ అధికారుల నుండి అనుమతులతో మట్టి తీసుకెళ్లాలని సూచించారు.

- అక్రమ మట్టి తవ్వకాలు
- రాత్రందా దళాదారు దందా
- ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో పాగా
- కోట్లు ఘడిస్తున్న మాఫియా
- ఒక ట్రాక్టర్ ట్రిప్పు ధర రూ. 1200
- ★మామూలు★గానే తీసుకుంటున్న అధికారులు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

**అల్లాదుర్గం, జులై 19 (సిరి న్యూస్) :** అల్లాదుర్గం మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న మైనింగ్ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మొరం మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా. అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్, పట్టా భూములులో రాత్రి పగలు తేడా లేకుండా దళారులు, అక్రమార్కులు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదవాడికి మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలు పెట్టే అధికారులు దళారులకు, కాంట్రాక్టర్లకు పర్మిషన్ తీసుకోకపోయినా ఎందుకు స్వేచ్ఛగా వదిలేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జెసిబిల సహాయంతో మట్టిని తరలిస్తూ అక్రమ మట్టి రవాణా జరుగుతున్న మైనింగ్ శాఖ అధికారులు అసలు కన్నెత్తి చూడడం లేదని తమకు బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి తాండ సమీపంలోని ప్రభుత్వ పట్టా సర్వే నెంబర్లు లో ఇష్టానుసారంగా పెద్ద పెద్ద గుంతలతో గొయ్యలు తవ్వి మట్టిని తరలిస్తున్న మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాహాటంగా పగలు కూడా మట్టి తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చూసి చూడనట్లు ఉండడమేమిటని సందేహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలోని గోరు గుట్ట వద్ద మట్టి తవ్వకాలు అక్రమ రవాణా జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు కోరుతున్నారు. ఒక ట్రాక్టర్ ట్రిప్పు ధర 800 నుండి 1200 వరకు దోచుకుంటున్నారు. అధికారులు అనుమతులు ఇచ్చిన మ్యాప్ లో ఎక్కడ నుండి ఎక్కడి వరకు మట్టిని తరలిస్తున్నారు. వాహనాల నెంబర్లు, ఏ సమయం నుండి ఏ సమయం వరకు మట్టిని తరలించవచ్చని వివరాలు ఉండాలి. ప్రభుత్వ అనుమతులు లేకుండా వాటిని తరలిస్తే వాహనాలను సీజ్ చేయాలి , మట్టి తరలిస్తున్న వారిపై ఫైన్ వేసి చర్యలు తీసుకోవాలి కానీ మైనింగ్ అధికారులు మామూళ్ల మత్తులో అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిని భయభ్రాంతులకు గురి చేయడం, దాడులకు పాల్పడం చేస్తూ భయాందోళనలు గురిచేస్తున్న అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దరితిస్తుంది. ఇప్పటికైనా మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరపకుండా మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టా భూముల నుండి అధికారుల అనుమతులతో షరతులతో మట్టి తీసుకెళ్లాలి కానీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.







సంగారెడ్డిలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి...

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. టీజీఐఐసీ చైర్ పర్సన్ తోకలిసి జోగిని నిషా క్రాంతి బోనాలు ఎత్తుకొని రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని నల్లపోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన బోనాల జాతరలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని పూజలు చేశారు.



# ఉన్నత జీవితం వదిలి ఆధ్యాత్మిక వైపు



- మానవసేవే పరమోధర్మం
- 20 ఏళ్లుగా దత్తగిరి ఆశ్రమానికి సేవ
- గురుసేవ నా అదృష్టం-నందిని శ్రీ గిరిమాత

**ఝరాసంగం జూలై 20 సిరి న్యూస్: ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, ఆధ్యాత్మిక చైతన్యం, మానవతా సేవల కోసం పేరుగాంచింది. ఆశ్రమంలో గురుసేవకులుగా జీవితాన్ని అంకితమిచ్చినవారిలో నందిని శ్రీగిరి మాత ఒక్కరు. మానవసేవే పరమోధర్మం అనే ఆదర్శంతో జీవించడమే నిజమైన సన్యాసమని నిరూపిస్తూ, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆమె జీవితం పై ప్రత్యేక కథనం**

సంగారెడ్డి పట్టణానికి చెందిన కొమ్మ రాజమణి, రాములు దంపతులకు చెందిన రెండవ సంతానము కొమ్మ పుణ్యవతి విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితంలోను అత్యుత్తమ స్థాయిలో నిలిచారు. ఆధ్యాత్మికత పట్ల ఉన్న అసమానమైన ఆకర్షణతో గత 20 సంవత్సరాలుగా ఆశ్రమంలో సేవలందిస్తూ జీవితాన్ని సాగిస్తున్నారు.



### విద్య, ఉద్యోగ జీవితం నుంచి సన్యాస దిశగా

1996-2000 మధ్య విజయవాడలో డిప్లొమా, అనంతరం 2000-2004లో జేఎన్‌టీయూ నుంచి ఈసీఈ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీడీఎల్ లో ఉన్నత ఉద్యోగం కొన్నాళ్లపాటు చేపట్టారు. ఆ తర్వాత ఆధ్యాత్మిక మార్గమే లక్ష్యంగా పెట్టుకొని నందిని శ్రీగిరి మాత 2006లో బీడీఎల్లో ఉద్యోగాన్ని రాజీనామా చేసి శ్రీ దత్తగిరి ఆశ్రమానికి వచ్చారు. అక్కడి నుంచి గురు సేవను జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు.

### శ్రద్ధ, సేవతో గురు దీక్ష

ఆధ్యాత్మిక సేవల పట్ల వారి శ్రద్ధను గుర్తించిన ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ అవధూత గిరి మహారాజ్, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆశీస్సులతో 2018 శ్రావణ మాసంలో నందిని శ్రీ గిరి మాతగా పూర్తిస్థాయి కాషాయవస్త్రాలు, రుద్రాక్ష మాలలు ధరించి సన్యాస దీక్ష తీసుకున్నారు.ఆశ్రమంలో నిర్వహించే వైదిక విద్యా ప్రాచుర్యం, ఉచిత వైద్య శిబిరాలు, ప్రవచనాలు, భజన కీర్తనలు, ఆధ్యాత్మికం వైపు మళ్ళించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. గురు పౌర్ణమి, దత్త జయంతి, పాదయాత్ర పల్లకి సేవ, ప్రతి నెల 1, లక్ష జప యజ్ఞం, విశ్వ మానవ ధర్మ ప్రచారం సభలు,నూతన ఆలయాల నిర్మాణం, భక్తులకు ఆధ్యాత్మిక చింతన వంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన ముద్ర వేస్తున్నారు.

### "గురువుల అడుగుజాడల్లో నడవడమే నా ధ్యేయం" – నందిని శ్రీగిరి మాత



దత్తగిరి ఆశ్రమం నాకు దైవ ఆశీర్వాదంగా లభించింది. ఏడవ తరగతి నుంచే ఆశ్రమంతో నా అనుబంధం మొదలైంది. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ ఉండడం వల్లనే సంసార జీవితంలోకి వెళ్లలేదు. గురువుల ఆశీర్వాదంతో ఆశ్రమ బాధ్యతలన్నీ నిర్వహిస్తూ, ఆశ్రమాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాను. అవధూత గిరి మహరాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ల ఆశయాలను నెరవేర్చడమే నా ధ్యేయం అన్నారు.

# వ్యసనాలకు బానిస కావద్దు



**సిద్దిపేట రూరల్,జూలై 20 (సిరి న్యూస్)** వ్యసనాలకు అలవాటు పడి కుటుంబాన్ని రోడ్డున పాలు చేసుకోవద్దని, గంజాయి మత్తును వీడాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తూఇమామ్ అన్నారు.

- డబ్బుల కోసం అత్తను చంపడంతో కుటుంబం వీధిన పడింది
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్

సిద్దిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన మహిళను అతని అల్లుడు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కారుతో గుద్ది హత్య చేయడంతో కుటుంబం సభ్యులు నెల కూడా నిండని పసిపిల్లతో వీధిన పడటంతో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్దిపేటలో గంజాయి మత్తుకు జల్సాలకు అలవాటు పడిన కొందరు మానవత్వం మరిచి హత్యలు చేస్తున్నారని, డబ్బుల కోసం అతను మార్చిన అల్లుడు జైలుకు వెళ్లడంతో కుటుంబం వీధిన పడిందన్నారు. విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందించానన్నారు. మరోసారి నేరం చేయాలంటే భయపడేలా పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్,సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు,యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గల్లి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఒకటో వార్డు బిజెపి ఇంచార్జ్ శ్రీనివాస్

**సిద్దిపేట కలెక్టరేట్,జూలై 20 (సిరి న్యూస్)** కాలనీలో ఏ గల్లి చూసినా సమస్య ఎదురు పడుతుందని ఒకటో వార్డు ఇంచార్జ్ తాటికొండ శ్రీనివాస్ ఆరోపంచారు. స్వచ్ఛ సిద్దిపేట అనేది పేరుకు మాత్రమే స్వచ్ఛంగా ఉంది..కానీ సిద్దిపేట ఒకటవ వార్డులో కాలనీలలో చూస్తే ఎక్కడికక్కడ పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ఎన్నో అవార్డులు సిద్దిపేటకు వచ్చినా, ఇక్కడి నాయకులు ప్రజా ప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రతి వీధిలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నక్కల రాజు,కోటగిరి ప్రశాంత్ పూర్మ గోపాల్,చిట్టి సంజయ్, స్వామి, రాజు, శ్రీనివాస్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**ఉచితంగా వస్తే దేనికి విలువ ఉండదని పట్టణ రెండో వార్డుకు చెందిన నర్సపురం గౌడ కులస్తులు నిరూపించారు. వివరాల్లోకి వెళితే వర్షాకాలం సందర్భంగా ఈత మొక్కలు నాటాలని ప్రభుత్వం గౌడ కులస్తులకు అందించిన మొక్కలు వృధాగా పడి ఉన్నాయి. ఈ విషయమై ఆరా తీయగా వానకాలంలో వర్షాలు సరిగ్గా కురవక మొక్కలు నాటలేదని, ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతున్న తరుణంలో త్వరలో మొక్కలు నాటుతామని వారు తెలిపారు.**

**సిద్దిపేట ప్రతినిధి, (సిరి న్యూస్)**





# బోనమెత్తిన ఆర్టీసీ డిపో సిబ్బంది



**నారాయణఖేడ్ జూలై 20 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించరు. డిపోలో దుర్గాదేవి మాతాకు నైవేద్యం పెట్టి మంగల్ పేట్ దుర్గమ్మ ఆలయంలో బోనాలు పూజలు నిర్వహించారు.నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో సిబ్బంది మరియు ప్రయాణికులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి డిపో సిబ్బంది మొక్కులు సమర్పించుకొని పూజలు నిర్వహించడం జరిగినది. తదనంతరం డిపోలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి గుమ్మడికాయలు కొబ్బరి కాయలు కొట్టి నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో వచ్చే సంవత్సరంలోగా లాభాల బాటలో ప్రయాణించి ఉమ్మడి మెదక్ జిల్లాలో నెంబర్ వన్ డిపోగా అవార్డు తీసుకోవాలని డిపో మేనేజర్ మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు, అలాగే సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొని అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు.

## భోగ్ బండార్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ జూలై 20 (సిరి న్యూస్) :** మండలం వెంకటాపూర్ చౌరస్తా వద్ద ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా రామ్ రావు మహారాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవానీ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ గార్లను పూజిస్తూ నిర్వహించిన పూజా కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ సర్పంచులు రాజు నాయక్, చరణ్ సింగ్, మాజీ ఎంపీటీసీ మోహన్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్లొండ, నాయకులు మోహన్,ప్రేమ్ సింగ్, జైపాల్, చింటు నరేష్, మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు



**అందోల్ జూలై 20 (సిరి న్యూస్):** వట్పల్లి, మండలం కెరూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ హంగరంగ వైభవంగా జరిగింది.రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు వినయ్ గౌడ్, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్రావు , ఏఎంసీ డైరెక్టర్ దిగంబరావ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి,నరసింహ గౌడ్, సుహాస్ గౌడ్, ఇస్మాయిల్ రామా గౌడ్, అరవింద్ గౌడ్, లోకేష్ గౌడ్, ఇంతిహాజ్, హజ్మత్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు బోనాలు తీశారు.



# ఘనంగా పోచమ్మతల్లి బోనాల ఊరేగింపు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 20 (సిరి న్యూస్):** కంది మండలం బేగంపేట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఊరేగింపు , ఫలహారం బండి ఊరేగింపులో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలహారం బండి ఊరేగింపు ముందు కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. బేగంపేట గ్రామంలో అమ్మవారి ఆశీస్సులతో క్షమం లేకుండా క్షేమంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ పార్టీ, పార్టీ మండల అధ్యక్షుడు, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, చింత సాయినాథ్ , శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



పట్టణంలోని మహంకాళి నగర్ లో ఆదివారం వైభవంగా ఆషాడమాసం బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల పోచమ్మ ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు అన్న దానం ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయం లో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీశారు. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల ఆటలతో ఉత్సా హంగా అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రముఖ పురోహితులు మలమంచి గురురాజ శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు, పట్టణవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ (సిరి న్యూస్):**

# బోనాల సంబురాలు

**రాయికోడ్, జులై 20 (సిరిన్యూస్):** ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని నల్లంపల్లి, జాంబిగి(కె),సింగీతం గ్రామాల్లో పోచమ్మ తల్లికి, మటూర్ గ్రామంలో ఉరడమ్మకు అభిషేకం,ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేసిన అనంతరం భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు, పిల్లలు, పెద్దలు, యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా ఆలయ సన్నిధలలో గ్రామస్తులు అన్నప్రసాదా వితరణ గావించారు.



## అనతి కాలంలోనే కార్డులను జారీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్



- కాంగ్రెస్ నాయకులు
- రేషన్ కార్డులను పంపిణీ చేసిన షేక్ కరీం

**నార్సింగి, జూలై 20 (సిరి న్యూస్) :** మండలం లోని శేరిపల్లి, జప్తి శివునూరు, శంఖాపూర్ గ్రామాలలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శేరిపల్లి 54, జప్తి శివునూరు 58, శంఖాపూర్ లో 59 మొత్తం 171 నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు అందించారు. శేరిపల్లి 120, జప్తి శివునూరు 112, శంఖాపూర్ 109 మొత్తం 341 మార్పులు చేర్పులు చేసిన కార్డులను అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకొని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పొందాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలి తమ స్వప్రయోజనాల కోసం కృషి చేసిందని ఆరోపించారు. గత పది సంవత్సరాలలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజా ప్రయోజనాల కోసం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని అన్నారు. స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శేరిపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భరత్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు లక్ష్మీ నరసింహులు, చెప్యాల బాలాజీ, రాజశేఖర్, మైసయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు, ప్రజలపై ఉండాలి

- ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే ఆకాంక్ష
- సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జూలై 20 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీ మహంకాళి బోనాల ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు, అంగరంగ, వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. మాజీ, ప్రజా, ప్రతినిధుల, దాతల సహాయ,సహకారాలతో, అత్యధిక జనసాంద్రతతో కూడిన మహంకాళి జాతర ఉత్సవాలు జరుపుకున్నారు, పురాతన కాలం,నుండి విశిష్టత కలిగిన ఉత్సవాలుగా, వీక్షకులకు,అద్భుత రీతిలో ఆకట్టుకునే విధంగా పట్టణ ప్రాంతమంతా తయారవడం హర్షనీయం.. వివిధ వార్డులో నుండి మహిళలు, అమ్మవారికి,బోనాలను వివిధ రకాల విన్యాసాలతో, అమ్మవారి, ఆలయ ప్రాంగణంలోకి తీసుకొని వచ్చి అమ్మవారికి మొక్కులు,సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ సి హెచ్, శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, మండల, పట్టణ ప్రజలపై ఉండాలని, ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే, నా ఆకాంక్షాన్ని, దాన్ని నెరవేర్చే భాగ్యం కలిగించాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పెద్దలు, పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన అంగరంగ వైభవంగా బోనాల జాతర



- ఉదయం నుంచి గ్రామదేవత ఆలయాలలో భక్తుల సందడి
- భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం నైవేద్యం బోనం సమర్పణ
- బ్యాండ్ డీజే మోతలతో మోగిన గ్రామాలు

**కౌడిపల్లి జులై 20 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం పురస్కరించుకొని మండల పరిధిలో బి పాంపల్లి, సదాశివ పల్లి ,బూరుగుగడ్డ ,కంచనపల్లి ధర్మసాగర్, మహహమ్మద్ నగర్ ,వెల్మకన్న ,తోపాటు తదితర గ్రామాలలో బోనాల పండుగ వేడుకలు గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు అందంగా అలంకరించిన బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని శివసత్తుల పూనకాలు, డీజే సౌండ్ డప్పుల దరువులు, యువకుల నృత్యాలతో ప్రధాన వీధుల గుండా బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ లకు ఆలయాల చుట్టూ ప్రదక్షణ చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆషాడమాసం చివరి ఆదివారం పురస్కరించుకొని అన్ని గ్రామాలలో ఉదయం నుండి జాతర సందడి నెలకొంది గ్రామ దేవతల ఆలయాలలో పచ్చటి పందిళ్లతో, అందమైన విద్యుత్ దీపాలతో రకరకాల పువ్వులతో అలంకరించారు ఆయా గ్రామాల్లో పురోహితులు అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు మహిళలు ఉదయం నుండి గ్రామదేవతలకు ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్



**మెదక్ టౌన్, జూలై 20 (సిరి న్యూస్) :** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల విద్యా శాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం

**202526 విద్యా సంవత్సరానికి మంజూరైన పోస్టుల వివరాలు:** కామర్స్ - 1, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్ - 4, ఇంగ్లీష్ - 3, హిందీ - 1, పొలిటికల్ సైన్స్ - 1, తెలుగు - 3, జీవాలజీ - 1

**అర్హతలు:** సంబంధిత సబ్జెక్టులో కనీసము 55% మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. SC, ST అభ్యర్థులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసము 50% మార్కులు ఉన్న వారు కూడా అర్హులు. సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్.డి. లేదా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) లేదా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. పీహెచ్.డి, నెట్, సెట్ లు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేని సందర్భములో బోధనా అనుభవము ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి, అనుభవము ఉన్న అభ్యర్థులు, జూలై 23, బుధవారం, సాయంత్రం 4:00 గంటల లోపు కళాశాలలో ప్రత్యక్షంగా దరఖాస్తు ఫారమ్‌ను సంబంధిత విద్యార్హత పత్రాలను జతచేసి సమర్పించవలసిందిగా కోరారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు జూలై 24, గురువారం ఉదయం 11:00 గంటల నుండి కళాశాల ప్రాంగణంలో డెమో మరియు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## వైభవంగా గడికోటలో అమ్మవారికి బోనాలు



**పెద్దశంకరంపేట జూలై 20 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్. ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్ద శంకరంపేటలోని గడికోటలో శ్రీ మహంకాళి దుర్గామాత అమ్మవారికి మహిళలు భక్తులు వైభవంగా బోనాలను సమర్పించారు. భాజా భజంత్రీలతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పట్టణ పురవీధుల గుండా శివసత్తులు నృత్యాలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి గడికోటలోని శ్రీ మహాకాళి దుర్గ మాత అమ్మవారికి బోనాల సమర్పించారు. ఉదయం శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి భాజా భజంత్రీలతో అమ్మవారి చిత్రపటం తొట్టెల పూజా సామాగ్రిని భాజా భజంతులతో పురవీధుల గుండా ఊరేగింపుగా గడికోటకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు భక్తులు అధిక సంఖ్యలో గడికోటలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మోడీ, రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం




**నర్సాపూర్ జూలై 20 (సిరి న్యూస్) :** ఓ ఆర్ ఆర్ నుండి మెదక్ పట్టణం వరకు 63 కి,మీ జాతీయ రహదారి 765 డి, నాలుగు వరసల రోడ్డుకు మెదక్ పట్టణం బైపాస్ నిర్మాణం కోసం 7 కిలోమీటర్లు ప్రతిపాదనలు రావడంతో నర్సాపూర్ పట్టణంలో బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మెదక్ పార్లమెంట్ సభ్యులు గ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రఘునందన్ రావు యం,పి.గా గెలిచిన ఎడాది కాలంలోనే రోడ్లు విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మంజూరు చేయించారని మెదక్ పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులు అందించారని గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేశారని అన్నారు.. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ రమణ మాజీ కౌన్సిలర్స్ సంఘుసాని సురేష్ గారు, గోడా రాజేందర్ బుచ్చేష్ యాదవ్ ఎరుకల యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘుసాని రాజుగారు రామ్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఓంకార్ నర్సాపూర్ పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ మండలాధ్యక్షుడు దశరథ్ బిజెపి నాయకులు నరేందర్ మల్లేష్ బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ మహేష్,బీజీవైఎం నాయకులు సత్యం శ్యామ్ , విక్రమ్ నరేష్ లాల్యా నాయక్ కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పేదల పెన్నిధి సీఎం సహాయనిధి



- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట జులై 20 (సిరి న్యూస్) :** చేగుంట మండలం లో ముఖ్యమంత్రి సహాయనిధి, మంజూరు అయిన సుమారు రూ. 65 వేల విలువగల రెండు చెక్కులను పొలంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, నిత్యం,ప్రజా సంక్షేమం,నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా కృషి చేస్తానని, ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిరుపేదల ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. అనారోగ్య సమస్యతో సతమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమేధా హైస్కూల్‌లో బోనాల పండుగ

**నారాయణఖేడ్ జులై 20 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ మేధా హైస్కూల్లో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతరాజు వేషాలతో అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థినిలు బోనాన్ని ఎత్తుకొని కోలాటాలు ఆడారు. పాఠశాల ఆవరణంలో పూర్తి బోనాల జాతర హడావిడితో నిండిపోయింది. పాఠశాల నుండి బోనాలతో పట్టణంలోని రాజీవ్ చౌకు వరకు వెళ్లి ఆ తరువాత ఏఎస్ నగర్ లోని కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మేధా హై స్కూల్ కరస్పాం డెంట్ ప్రభు యాదవ్, మాట్లాడుతూ తెలంగాణకు బోనాల పండగకు అవినాభావ సంబంధం ఉందని ఆయన అన్నారు.ఈ పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు విలువలనిస్తూ మన పండుగలని, వాటి ఆచారాలని పిల్లలకి తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ముఖ్యమని శ్రీ మేధా కరస్పాండెంట్ ప్రభు యాదవ్, తెలియజేశారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కృతి ఆచారాలు తెలిపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బోనాల ఊరేగింపు

# బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఘర్షణ

**శివంపేట్ జూలై 20 ( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఆషాఢమాస బోనాల ఉత్సవాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరి ఆదివారం పురస్కరించుకొని గ్రామదేవతలకు బోనాలు సమర్పించే కార్యక్రమంలో మైక్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు తోపులాడుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.

# ఆరేల్లి మైసమ్మకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పూజలు

**నారాయణఖేడ్ జూలై 20 (సిరి న్యూస్) :** ఖేడ్,జంట గ్రామమైన మంగళపేట్ లో కొలువైన ఆరెల్లి మైసమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ఆషాడమాసం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలు తీశారు.



# మైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జూలై 20 (సిరీ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ ఆరెల్లి మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షేట్కార్, విట్టల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ వార్డు మెంబర్ హనుమాన్లు, సాయి యాదవ్, సిద్దు,పండు,రవి,సాయి, తదితరులు ఉన్నారు.



# దేవాలయాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ పూజలు



**పటాన్ చెరు, జూలై 20 (సిరి న్యూస్) :** పటాన్చెరు నియోజకవర్గ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎప్పుడు సుఖ శాంతుల తో ఉండాలని కోరుకున్నట్లు అయన తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండల వ్యాప్తంగా బోనాల పండుగ



**కొల్చారం జులై 20 (సిరి న్యూస్):** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం నాడు ఆషాడమాసం బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆదివారం నాడు పోచమ్మ దుర్గమ్మ రేణుక ఎల్లమ్మ ఆలయాలను అందంగా ముసాబ్ చేశారు సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటల వరకు కొనసాగిన బోనాల పండుగ ఊరేగింపులు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడిపంటలు పండాలని కోరికలు కోరారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులతోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..





# అమ్మోరు గడ్డ అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు



- మహంకాళి మాతకు వాడవాడల తొట్టెల ఊరేగింపులు
- పోతరాజుల వీరంగాలు కొటారు బండ్ల ప్రదర్శన
- బోనమెత్తిన పద్మక్క
- మహంకాళి మాతకు ఘనంగా పూజలు
- ఇసుక వేస్తే తరగని భక్తుల సందోహం

**రామాయంపేట జూలై 21(సిరి న్యూస్)** : చివరి ఆషాడ మాస రామాయంపేట అమ్మోరు గడ్డ మహంకాళి అమ్మవారి ప్రత్యేక ఉత్సవాలు, ఆదివారంబోనాల ప్రదక్షణ వాడ వాడల నుండి తొట్టెల ఊరేగింపులు పోతరాజుల విన్యాసాలతో కొటారు బండ్ల ప్రదర్శనతో అమ్మవారికి భక్తులు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. రామాయంపేట పట్టణంలో దుర్గమ్మ బస్తి దుర్గా యువసేన, సగర సంగం, ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా అమ్మవారికి తొట్టెల పోతరాజులతో గొర్రెపోతుల కొటారి బండ్లతో ఉత్సవాలు జరగడం, అమ్మవారికి సమర్పించడం జరిగింది. చిలుకల గల్లి నుండి దుర్గామాత సంగం ఆధ్వర్యంలో తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. అక్కల గల్లీ నుండి ముదిరాజ్ సంఘం తుల్జా భవాని నిర్వాహక సంఘం ఆధ్వర్యంలో పోతరాజులు అమ్మవారికి తొట్టెలలు ఎంతో ఆడంబరంగా నిర్వహించారు. దుర్గమ్మ బస్తి దుర్గా యువసేన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బోనం ఎత్తింది. అనంతరం ఆమె మహంకాళి దేవాలయంలో భక్తితో పూజ నిర్వహించారు.



# శేరిపల్లిలో ఘనంగా రేణుకమాత ఎల్లమ్మకు బోనాలు

**నార్సింగి, జూలై 20 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆషాడం మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్ద గౌడ్ సంధిగారి శ్రీనివాస్ గౌడ్ ఇంటి నుండి ఘటం బోనం బయలుదేరగా మహిళలు చిన్నారులు మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకొని వెళ్లారు. డప్పు చప్పుళ్ళు పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మోరు తల్లికి, పోచమ్మకు, ఎల్లమ్మకు బోనాలు తీసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని, అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. పండుగలు మన సంస్కృతి గౌరవాన్ని చాటే విధంగా జరుపుకోవడం జరుగుతుందని, అందరూ కూడా ఐక్యంగా ఉండడానికి పండుగలు ఎంతో దోహదపడతాయని, ఆ అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సందిగారి నర్సాగౌడ్, కోశాధికారులు తాళ్ళ స్వామి గౌడ్, సందిగారి చంద్రగౌడ్, మాజీ అధ్యక్షుడు తాళ్ళ పెద్ద కృష్ణ గౌడ్, తాళ్ళ చిన్న కృష్ణగౌడ్, సందిగారి రామగౌడ్, తాళ్ళ శివకుమార్ గౌడ్, సందిగారి అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రం గౌడ్, మధు గౌడ్, నాగులగారి అశోక్ గౌడ్, సందిగారి వెంకటస్వామి గౌడ్, అజయ్ గౌడ్ తతిదరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన





**నారాయణఖేడ్ జూలై 20 (సిరి న్యూస్) :** ఖేడ్,మండల పరిధిలో పీర్ల తండా (అబ్బేంద)లో ఆదివారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను మరియు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనీ ఏ గ్రామంలోనైనా ఇల్లు లేని నిరుపేద కుటుంబం అంటూ ఉండకూడదు అనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఒక పేదవాడు ఇల్లు నిర్మించుకోవాలంటే తన జీవితకాలం కూలీ చేసిన డబ్బులతో సొంత ఇంటిని నిర్మించుకోలేకపోతున్నాడనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈరోజుల్లో ఇల్లు నిర్మించుకోవాలంటే పెద్ద గగనంలా మారిందని పేదవాడు కూడా ఒక ఇంటి వాడు కావాలనే ఉద్దేశంతో ఈ ఇళ్లను నిర్మించడం జరుగుతోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. కట్టుకోవడానికి స్థలం ఉన్న ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఏదో టీన్ల షెడ్డు కొట్టుకొని అందులోనే కుటుంబాన్ని పోషిస్తు న్న పేదలు ఎంతోమంది గ్రామాల్లో ఇంకా ఉన్నారని అలాంటి వారి కోసమే ఈ ఇంది రమ్మ ఇళ్ళను తీసుకు రావడం జరిగిందన్నారు. స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఇంది రమ్మ ఇళ్ళను ఇచ్చి తీరుతామని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా తన సొంత స్థలముండి కట్టుకోవడానికి ముందుకు వస్తే వారికి కూడా ఇల్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందనీ ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజరూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవుల నాయక్ మాజీ ఎంపీపీ, రమేష్ చౌహన్, పండరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ, రాం రెడ్డి, పరుశురాం, తండా పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో చెత్త చెదారం తొలగింపు



**గుమ్మడిదల, జులై 20 (సిరి న్యూస్) :** గ్రామంలో వేరుకపోయిన చెత్తాచెదారం సిబ్బంది తొలగించారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా చెత్తాచెదారం నిండిపోయింది. జాతరకు వచ్చిన జనం ఎక్కడపడితే అక్కడ చెత్తను పారబోయడం జరిగింది. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామపంచాయతీ సిబ్బంది చేత తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి రాంబాబు తెలిపారు. గ్రామంలో పండుగ సందర్భంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్తుల సహకారంతో చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఉగ్గేలిలో ఘనంగా బోనాలు



**జహీరాబాద్ జూలై 20 (సిరి న్యూస్) :** జహీరాబాద్ మండల్ పరిధిలో ఉగ్గెల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగింది జై దుర్గ భవాని మాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉగేల్లి రాములు మాజీ సర్పంచ్ రాజు ఎంపీటీసీ జోసెఫ్ ఎం జి జగన్ కుమ్మరి నర్సింలు పట్లోళ్ల నరసింహారెడ్డి ఎంజి అంజన్న ఎండి ఉషన్ ఎంజి మానెన్న రమేష్ కే వెంకటేశం ఎంజి బసన్న సంగమేశ్వర మాలెల సంగమేశ్వర్ ఎరుకలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బోనాల సంబురాలు



- బోనమెత్తిన విద్యార్థినీలు, ఉపాధ్యాయురాలు
- ఆకట్టుకున్న పోతరాజుల వేషధారణ
- విద్యార్థుల నైపుణ్యతను పెంపొందించేలా వారి భవితకు బాటలు
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్

**పటాన్ చెరు, జూలై 20 (సిరి న్యూస్) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆషాడ మాసం బోనాలు ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సంబురంగా బోనాల సంబరాలు జరిగాయి. పటాన్ చెరు మండలం ముత్తంగి డిన్ కాలనీలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రిన్సిపల్ రాజేష్ ఆధ్వర్యంలో ఆషాడమాసం అమ్మవారి బోనాల పండుగను ఆదివారం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణ లో అలరించగా, విద్యార్థినీలు,, ఉపాధ్యాయురాలు బోనమెత్తి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ... అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముత్తంగిలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ని ప్రారంభించినప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆషాడ మాసం బోనాల పండుగను స్కూల్ తరఫున ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే అమ్మవారి బోనాల జాతరను చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తామని, విద్యార్థులు పోతు రాజుల వేషాలతో విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ గుడిలో అమ్మవారికి బోనం సమర్పించుకొని మొక్కుబడులు చెల్లించు కుంటామన్నారు. ఆ పోచమ్మ తల్లి దయతో మా విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా అమ్మవారిని వేడుకున్నట్లు, అమ్మ దయ అందరి పైన ఉండాలని కోరుకుంటున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో బోనాల సందడి



**జహీరాబాద్ జులై 20 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం చివరి ఆదివారం కావడంతో జహీరాబాద్ పట్టణ ప్రాంతంలో శాంతి నగర్ కాలనీలో బోనాల పండుగ నిర్వహించారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నీ శాంతి నగర్ కాలనీలో పోచమ్మ తల్లికి బోనాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలను మహిళలు తలపై ధరించి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగి మొక్కులను సమర్పించుకున్నారు. ఉదయం,మధ్యానం నుండే ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయం వద్ద భారీ రద్దీ పెరిగింది. డోలు వాయిద్యాలతో పోతురాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి . పట్టణ పెద్దలు, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ ఎన్నిక



**అందోల్ జూలై 20 (సిరి న్యూస్) :** జోగిపేట బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ తీర్మానం ఆదివారం జోగిపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ అధ్యక్షులు అజ్జగల్ల నర్సింలు మాట్లాడుతూ దళిత వర్గాలకు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. మా లక్ష్యం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజలకు బాబు జగ్జీవన్ రామ్ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో స్థిరస్థాయిగా మెలిగారని ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేని ఎల్లవేళలా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి మా కమిటీ కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుడ్డోళ్ళ భుజంగం రావు. దాన్నారం నవీన్ కుమార్. ప్రధాన కార్యదర్శి జోగ్యల్ల రాజు. కోశాధికారి సావిడి రాజశేఖర్. కన్వీనర్ బుడ్డోల లక్ష్మణ్. కో కన్వీనర్ కొక్కొండ జగదీశ్వర్. సలహాదారులు. శ్రావణి మల్లేశం, తుడుము యాదయ్య. జోగ్యల్ల లక్ష్మీనారాయణ. సభ్యులు అజ్జిగల్ల సిద్దు, రవికుమార్, జున్ను రాజు దాన్నారం వీరేశం. తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ ఆంటోనీ పాఠశాలలో బోనాల పండుగ



**సదాశివపేట. జులై 20 (సిరి న్యూస్) :** సదాశివపేట సెయింట్ ఆంథోనీ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు బోనాలతో, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు పోతురాజుల సందడి, పాఠశాల ఆవరణంలో పూర్తి బోనాల జాతర హడావిడితో నిండిపోయింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకమైనటువంటి బోనాల పండుగ గురించి మన సంస్కృతి ,సాంప్రదాయాలకు విలువలనిస్తూ మన పండుగలని, వాటి ఆచారాలని పిల్లలకి తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ముఖ్యమని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కృతి ఆచారాలు తెలిపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాల నిర్వహించాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు

# జిన్నారంలో ఘనంగా ఆషాడ మాసం బోనాలు



**జిన్నారం (సిరి న్యూస్):** జిన్నారం మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఆదివారం ఆషాడ మాసం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు గ్రామాలలో అమ్మవార్ల బోనాలతో పండగ వాతావరణం నెలకొంది జిన్నారం గ్రామంలో గాంధీనగర్ కాలనీ ప్రజలు తమ ఇండ్లకు మామిడి తోరణాలను కట్టుకొని ఉపవాసాలతో ఇళ్లల్లో ప్రత్యేక పూజలు చేసుకొని అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాన్ని తయారు చేసుకొని అమ్మవారి బోనాలను తలలపై పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి స్మరించుకొని ఊరేగింపుగా బయలుదేరారు గ్రామ ఆలయల్లోని అమ్మవార్లను దర్శించుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు..వడ్ల ఆనంద్ వడ్ల బిక్షపతి వడ్ల శ్రీదర్ వీరేశం కాషా భూషణం వడ్ల నాగేష్ అశోక్ చారి బాలు రామ్మూర్తి శ్రీను విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# బొంతపల్లిలో బోనాల సందడి



**గుమ్మడిదల, జులై 20 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం చివరి ఆదివారం కావడంతో పారిశ్రామిక వాడాలని గ్రామాలలో బోనాల పండుగలను నిర్వహించారు. గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలను మహిళలు తలపై ధరించి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగి మొక్కులను సమర్పించుకున్నారు ఉదయం నుండే గ్రామాలలో ప్రజలు అమ్మవాళ్లను దర్శించుకోవడంతో ఆలయాల వద్ద భారీ రద్దీ పెరిగింది. పోతురాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి కొందరు భక్తులు తొట్టెల రూపంలో అమ్మవారికి సమర్పించుకున్నారు.

# వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాల పండగ



**రాయికోడ్, జులై 20 (సిరి న్యూస్) :** మండలకేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మకు ఆషాఢమాసంను పురస్కరించుకుని ఆదివారం బోనాల పండగ ను ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజా కార్యక్రమాలు గావించి, ఘటంను సమర్పించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరేణుక ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పూనకలు, పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

# సింగీతంలో వైభవంగా ఆషాడమాసం బోనాల సందడి

**రాయికోడ్, జులై 20 (సిరిన్యూస్) :** ఆషాడం మాసం పురస్కరించుకుని సింగీతంలో పోచమ్మ తల్లికి బోనాల పండగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారికి మహిళాలు పెద్ద ఎత్తున బోనలు సమర్పించారు. తరువాత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామంలో ఉన్న దుర్గమ్మ అమ్మవారికి నిండు కలశలతో అభిషేకం చేశారు. బోనాలతో , కలశలా తో ఆషాడ మాసం ఊరంత పండగ వాతావరణం తో కళకలాడింది. బోనాల కార్యక్రమంలో మహిళలు, ప్రజలతో పాటు గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

